## సికింద్రాబాద్‌లో క్లింకారా గోల్డ్ & డైమండ్స్ తొలి ఫ్లాగ్‌షిప్ స్టోర్



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజా మంటలు):** ఆభరణాల రిటైల్ రంగంలో కొత్తగా అడుగుపెట్టిన క్లింకారా గోల్డ్ & డైమండ్స్ సికింద్రాబాద్ ఆర్పీ రోడ్డులో తమ తొలి ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ఆదివారం ప్రారంభించింది. సుమారు 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో సంప్రదాయానికి ఆధునికతను మేళవించిన ప్రీమియం డిజైన్లు, పారదర్శక ధరలతో జ్యువెలరీ అందిస్తున్నారు.ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 8 నుంచి 15 వరకు గోల్డ్, డైమండ్, పోల్కీ ఆభరణాలతో ప్రత్యేక ఇన్‌స్టోర్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ప్రారంభ రోజున ఫ్యాషన్ వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు సంతోష్ మంచికంటి మాట్లాడుతూ... నమ్మకం, నాణ్యతే క్లింకారా లక్ష్యమన్నారు. మరో వ్యవస్థాపకుడు చంద్రశేఖర్ దుండిగాళ్ల స్టోర్ ప్రారంభం కీలక మైలురాయిగా పేర్కొన్నారు.స్టోర్‌లో సర్టిఫైడ్ గోల్డ్ ఆభరణాలు, సర్టిఫైడ్ డైమండ్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## పద్మారావు నగర్‌లో మహిళలకు మ్యూజికల్ చైర్స్ పోటీలు



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజామంటలు ):** ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం2026లో భాగంగా పద్మారావు నగర్ డివిజన్ పరిధిలోని హమాలి బస్తీలో మహిళలకు మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టి.వి.యన్. రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా బీజేపీ నాయకుడు సారంగపాణి హాజరై, పోటీల్లో విజయం సాధించిన మహిళలకు బహుమతులు అందజేశారు. అలాగే పాల్గొన్న ఇతర మహిళలకు గిఫ్టులు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మహేష్‌తో పాటు ఎస్. రాజు, వై. సురేష్, వై. శ్రీనివాస్, కే. కృష్ణ, కేఎం. కృష్ణ, శివలింగం, శ్రీకాంత్, అమర్‌నాథ్, లక్ష్మి, ప్రసాద్, లలితమ్మ, శంకర్, నయనేష్, రఘురామ్ గౌడ్, సందీప్, నర్సింగ్, స్వప్నిక తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ అనాధలకు 294వ అన్నదానం



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజామంటలు ):** హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తూ ఆకలితో అలమటిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాలకు స్కై ఫౌండేషన్ మరోసారి సేవా హస్తం అందించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో సంస్థ ఆధ్వర్యంలో 294వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది పేదలు భోజనం స్వీకరించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు నిత్యం సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా స్కై ఫౌండేషన్ పనిచేస్తోందని సంస్థ ఫౌండర్, ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్ తెలిపారు. ఆకలితో ఉన్న ఒక్కరైనా ఉండకూడదన్న ఉద్దేశంతో నిరంతరం అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన అన్నారు.ఈ సేవా కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పావని ఓతో పాటు సంస్థ సభ్యులు, వాలంటీర్లు పాల్గొని భోజనం పంపిణీ చేశారు. అవసరార్థుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమకు సంతృప్తినిస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు.సమాజంలో సేవాభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాల్లో ప్రజలు, దాతలు ముందుకు రావాలని స్కై ఫౌండేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు.

## వర్షకొండలో ఆర్థిక అక్షరాస్యత అవగాహనా కార్యక్రమం




**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 9 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ )** :ఇబ్రహీంపట్నం మండలంలోని, వర్షకొండ గ్రామం లో యూనియన్ బ్యాంకు &విడ్స్ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో.గ్రామ పంచాయతీలో అవగాహనా సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.బ్యాంకు అందిస్తున్న వివిధ సేవల ద్వారా సామాన్య పౌరుడు ఎలా ఆర్థికంగా అక్షరస్యాతను సాదించగలడో అందరికి అవగాహనా చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోనకంటి వెంకట్,ఉప సర్పంచ్ జయ-నర్సయ్య, గ్రామ పంచాయితీ ।కార్యదర్శి ప్రవీణ్, బ్యాంకు మిత్ర, అంగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్స్, వార్డ్ మెంబెర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ కోట నీలిమ కృషితో సనత్ నగర్‌కు భారీ నిధులు

### కాంగ్రెస్ నేతలు



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 09 ( ప్రజా మంటలు):** సనత్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ కృషితో కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తోందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు.సోమవారం సనత్ నగర్ అభివృద్ధికి రూ.1.68 కోట్ల నిధులు మంజూరైనట్లు వారు వెల్లడించారు. ఇందులో భాగంగా రవీంద్ర నగర్ పార్క్ వద్ద రూ.16 లక్షలతో, నెహ్రూ పార్క్ వద్ద రూ.75 లక్షలతో, సనత్ నగర్ బస్ స్టాండ్ వద్ద రూ.77 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.డాక్టర్ కోట నీలిమ చొరవతో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగానే సంబంధిత మంత్రులు, అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.కోట నీలిమ నాయకత్వంలో నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని, అన్ని రంగాల్లో సనత్ నగర్ అభివృద్ధి దిశగా ముందుకెళ్తోందని కాంగ్రెస్ నేతలు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమతో పాటు ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయికల్ లో బి ఆర్ ఎస్ నాయకుల ప్రచారం



**రాయికల్ ఫిబ్రవరి 09 (ప్రజా మంటలు):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ ఆధ్వ ర్యం లో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాయికల్ బసా ్టండ్ ప్రాంతంలో జరిగిన ఈ ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగులు ఏర్పాటు చేసి, ప్రజలతో నేరుగా మమేకమై పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్, శాసనమండలి సభ్యులు ఎల్. రమణ, మాజీ జిల్లా పరిషత్ చైర్ప ర్సన్ శ్రీమతి దాబా వసంత సురేష్ ప్రచారం నిర్వహించి, బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలు, మున్సిపల్ స్థాయిలో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రాయికల్ పట్టణ అభివృద్ధికి బి.ఆర్.ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల మద్దతుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజా సంక్షేమమే పార్టీ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ ఓనర్ మరియు డ్రైవర్ పై కేసు నమోదు



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 9 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ ) :** మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన భూక్య వంశీ శేఖర్,24 సం.లు తన యజమాని అయిన అదే గ్రామానికి చెందిన ఇస్లావత్ శంకర్ లుంబియా నాయక్ ఆదేశాల మేరకు వేంపల్లి గ్రామ శివారులోని గోదావరి నది నుండి ఇసుకను తీసుకొని లారీ 06 6588 సోమవారం రోజున ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను ఉదయం సమయంలో తరలిస్తుండగా ఇబ్రహీంపట్నం గ్రామంలోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద లారీని పట్టుకున్నట్లుగా ఇబ్రహీంపట్నం గ్రామ సుంకం తిరుపతి ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ భూక్య వంశీ మరియు లారీ యజమాని ఇస్లావత్ శంకర్ వారిద్దరిపై కేసు నమోదు చేయనైనది.ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ తెలిపారు.

## అభివృద్ధే అస్త్రం అధికార పార్టీతోనే జగిత్యాల పురోగతి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజా మంటలు):** చేసిన అభివృద్ధి పనులకే ప్రజలు పట్టం కడతారని, ప్రభుత్వంతో కలిసి పనిచేసే ప్రతినిధులను గెలిపిస్తేనే జగిత్యాల అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.యావర్ రోడ్డు విస్తరణకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి చల్గల్‌లో స్థలం కేటాయించినట్లు తెలిపారు. టీఆర్ నగర్‌ను జగిత్యాలలో విలీనం చేయడం ద్వారా అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని చెప్పారు.జగిత్యాల, రాయికల్, టీఆర్ నగర్ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. జీవో58 కింద టీఆర్ నగర్‌లో 116 మందికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఇళ్ల పట్టాలు ఇచ్చామని తెలిపారు. అలాగే, 62 కోట్ల నిధులతో జగిత్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. గతంలో ఇతర నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మాణం జరగలేదని, జగిత్యాలలో మాత్రం రాష్ట్రంలోనే అత్యధికంగా 4520 ఇళ్లు నిర్మించినట్లు తెలిపారు.కొందరు అభివృద్ధిని ఓర్వలేక కుల, మత, ప్రాంత భేదాలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కన్నీళ్లు, ప్రలోభాలతో ఓట్లు వేయకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పక్షాన ఉండి అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేస్తామని, 5 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులతో అన్ని కుల సంఘాల భవనాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఒక్క ఓటు ఐదేళ్ల జగిత్యాల అభివృద్ధికి దారితీస్తుందని, ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా, రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేయాలి



**జగిత్యాల ఫిబ్రవరి 09 (ప్రజా మంటలు):** మున్సిపాలిటీలు ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా పనిచేయాలని, రాజ్యాంగ స్ఫూర్తితో పాలన సాగిస్తూ అవకతవకలకు తావు లేకుండా ఉండాలని ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు. జగిత్యాల పట్టణంలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బి.ఆర్.ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల ముందుంచామని, అధికార పార్టీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టామని తెలిపారు. రాయికల్, జగిత్యాల పట్టణాల్లో బి.ఆర్.ఎస్‌కు అనూహ్య స్పందన లభిస్తోందని, రానున్న ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపాలిటీలో ప్రజలు ఊహించని తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు..జగిత్యాలలో గులాబీ జెండా హవా కొనసాగుతోందని, ఓటర్లను ఎన్ని రకాలుగా ప్రలోభపెట్టినా వారు స్పష్టమైన నిర్ణయంతో ఉన్నారని అన్నారు. అభివృద్ధిపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు బి.ఆర్.ఎస్ పాలనలో జరిగిన పనులేనని, గత రెండేళ్లలో అక్కడక్కడా సీసీ రోడ్లు తప్ప పెద్దగా అభివృద్ధి జరగలేదని విమర్శించారు.ఈ ఎన్నికల్లో 'ఎలక్షన్ మిరాకిల్' జరగబోతుందని, ప్రజలు ప్రశ్నించే గొంతుకలకు ఓటు వేయబోతున్నారని అన్నారు. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, మాతా శిశు కేంద్రం, చింతకుంట చెరువు అభివృద్ధి, 4520 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం బి.ఆర్.ఎస్ హయాంలోనే జరిగాయని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అప్పట్లో స్వయంగా కేటీఆర్ లబ్ధిదారులకు అందించారని తెలిపారు.ఈ సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు దావ సురేష్, ఎల్. కార్తికేయ, అయిల్నేని వెంకటేశ్వర్ రావు, అల్లాల ఆనంద్ రావు, కొలుముల రమణ, శీలం ప్రవీణ్, ఆసీఫ్, అనంతుల గంగారెడ్డి, పడిగేల గంగారెడ్డి, ఎండబెట్ల ప్రసాద్, వొళ్ళాల గంగాధర్, వనమాల నిరంజన్, కుడిక్యాల సర్వేశ్వర్, అజ్జర్ ఖాన్, వసీం, గంగిపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి మున్సిపల్ ఎలక్షన్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

### గొల్లపెల్లి మండల నాయకులు



**గొల్లపల్లి ఫిబ్రవరి 09ప్రజా మంటలు :** ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 6,7,,8,, వార్డుల అభ్యర్థులకు,తోడుగా ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ ప్రజల మధ్యలో ఓట్లు అభ్యర్థిస్తున్నా, మాజీ ఎంబిపిపి నక్క శంకయ్య గోస్కుల జలంధర్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ చెందోళ గందే మాధవ రావు ఓరగంటి అశోక్ రావు,మాజీ సర్పంచ్ కందుకూరి సత్తయ్య నల్ల శ్యామ్,కోక్కుల భుమయ్య ,బత్తిని సత్యానారయణ, సామల వీరస్వామి,పొనగంటి రాజా రత్నం, జనుప వెంకటేష్ గొల్లపెల్లి మండలం బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ కొరకే ఫ్లాగ్ మార్చ్

### డిఎస్పి రఘు చందర్






**జగిత్యాల ఫిబ్రవరి 9 (ప్రజా మంటలు) :** ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్‌ను డిఎస్పి రఘు చందర్ ప్రారంభించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ మంచి నీళ్ల బావి నుంచి ప్రారంభమై, తీన్ కానీ, టవర్ సర్కిల్, న్యూ బస్ స్టాండ్ ప్రాంతాల మీదుగా సాగింది.ఈ సందర్భంగా జిల్లా డిఎస్పి మాట్లాడుతూ 11వ తేదీ న జరగనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా ఎలాంటి భయాందోళనలు లేకుండా పోలింగ్‌కు హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఇన్స్పెక్టర్ లు సుధాకర్, కరుణాకర్,ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సహకారంతో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు

### త్రికూటేశ్వర జాతరకు దాతల విరాళాలు

### జాతర విజయానికి దాతలే బలం టీటీడీఎస్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 09 (ప్రజా మంటలు) :** మండలంలోని కాకతీయులనాటి శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబించే త్రికూటేశ్వర ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవం, జాతర కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. జాతర విజయవంతానికి దాతల సహకారం మరువలేనిదని టీటీడీఎస్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి తెలిపారు. ఇప్పటివరకు విరాళాల రూపంలో గూడూరి జమున స్వామిరెడ్డి రూ.5,116, దొంగల కొమురయ్య రూ.1,000, మేదిని ఆంజనేయులు రూ.111, పొన్నాల అనిల్ రూ.500, ఎదులాపురం లలిత కుమారిలింగయ్య రూ.3,011, పాకాల లతా రాజిరెడ్డి రూ.1,001, అర్థం కవితమహిపాల్ రెడ్డి రూ.1,116, ఏనుగు నిర్మలఎల్లారెడ్డి రూ.1,116, అనగాని శ్రీనివాస్ రూ.1,016, గుర్రం మనెమ్మ రాజమౌళి రూ.516 అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, శివపార్వతుల కళ్యాణం, అన్నప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఇంకా భక్తులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించి జాతర విజయవంతానికి సహకరించాలని త్రికూటేశ్వరాలయం టెంపుల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు కోరారు.

## శ్రీ త్రికూటేశ్వరాలయాన్ని దర్శించిన వట్టిపల్లి రాజిరెడ్డి

### ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అందిస్తామని హామీ





**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 09 (ప్రజా మంటలు) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో ఉన్న పురాతన శ్రీ త్రికూటేశ్వరాలయాన్ని సిద్ధిపేట జిల్లా రెడ్డి జేఏసీ ఉపాధ్యక్షులు వట్టిపల్లి రాజిరెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో టీటీడీఎస్ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, టీం త్రికుటేశ్వరాలయ టెంపుల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో సమావేశమై ఆలయ అభివృద్ధి పనులపై చర్చించారు. దాతల సహకారం సమీకరించేందుకు తాను కృషి చేస్తామని వట్టిపల్లి రాజిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చారిత్రక ప్రాధాన్యత కలిగిన శ్రీ త్రికూటేశ్వరాలయం ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆలయ అభివృద్ధికి స్థానిక ప్రజలు, భక్తులు, దాతలు సమిష్టిగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ 3వ వార్డులో కొండ రజితదే గెలుపు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజీత్ రెడ్డి

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 9 ప్రజా మంటలు :** హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడవ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండ రజితకు మద్దతుగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడవాడ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కొండ రజితను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ,మూడవ వార్డు అభివృదే లక్ష్యంగా రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పూర్తి సహకారంతో అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత తొమ్మిదేళ్లుగా హుస్నాబాద్ పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత త్రాగునీటి సరఫరా రోడ్డు డ్రైనేజీ పారిశుద్ధ్య పనుల్లో గుణానీయమైన మార్పు కనిపిస్తోందన్నారు. ప్రత్యేకంగా మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఫ్రీ కరెంటు సన్నబియ్యం రూ. 500 కే గ్యాస్ సిలిండర్ మహిళ స్వయం సహాయక సంఘాలకు రుణాల మాఫీ ఆర్థిక బలోపేతం వంటి కార్యక్రమాలు మహిళల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ప్రతి హామీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. కొండ రజిత గెలిస్తే మూడవ వార్డులో రహదారుల అభివృద్ధి శాశ్వత త్రాగునీటి సమస్యల పరిష్కారం పారిశుద్ధ్య మెరుగుదలతో పాటు మహిళలు యువతకు ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, టిపిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, ముప్పు శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొడిశాల అర్జున్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో ముగిసిన ఎన్నికల ప్రచారం

### రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు 11వ తేదీన పోలింగ్

### ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్

### ఈ నెల 13న ఓట్ల లెక్కింపు




తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎల్లుండి పోలింగ్ జరగనుంది. ఈరోజుతో ప్రచారం ముగియడంతో రాష్ట్రంలో మైకులు మూగబోయాయి. ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది.అనివార్యమైతే ఈ నెల 12న రీపోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13 ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. గెలిచిన వారు మరుసటి రోజు వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది.

